

జహీరాబాద్ : కొత్తూర్(బి) గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

# స్థానికుడికే పట్టం కట్టాలి

- స్థానికేతరులకు ఓట్లు వేస్తే కష్టాలు తప్పవు
- 24 గంటలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా
- గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేశాం
- రైతుబంధు పథకం నిలివేసేందుకు కాంగ్రెస్ కుట్ర
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు
- జహీరాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారం

జహీరాబాద్, అక్టోబర్ 26 : స్థానిక వ్యక్తిని.. ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను.. ఓట్లు వేసి ఆశీర్వదించాలి అని జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కోరారు. గురువారం జహీరాబాద్ మండలంలోని అల్గోల్, కొత్తూర్(బి), దిడ్గి, మందులైతండా, గోవింద్‌పూర్, హోతి(బి) గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక నేతలకు టికెట్ ఇవ్వకుండా, స్థానికేతరులకు ఇచ్చిందన్నారు. ఎన్నికల్లో స్థానికేతరులు ఓడిపోతే జహీరాబాద్‌లో ఉండరన్నారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేసే వ్యక్తిని నేనే అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అల్గోల్, కొత్తూర్(బి), దిడ్గి గ్రామాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసిందన్నారు. గ్రామాల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్లు మంజూరు చేశారన్నారు. రైతుబంధు పథకంతో పంటలను సాగు చేసేందుకు రైతులకు పెట్టుబడి డబ్బులు ఇచ్చారని గుర్తు చేశారు. పేదలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఇంటింటికీ మిషన్ భగరీథ నీటిని సరఫరా చేసి మహిళల కష్టాలు దూరం చేశారన్నారు. మహిళలు వ్యాపారాలు చేసేందుకు బ్యాంకు లీకేజీల ద్వారా రుణాలు మంజూరు చేశారన్నారు.

ప్రచారంలో ఆత్మకమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండప్ప, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తట్టు నారాయణ, మహిళా అధ్యక్షురాలు సరస్వతీరెడ్డి, నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, ప్రభాకర్, తహేర్, రామేశ్‌రెడ్డి పాల్గొన్నారు.



జహీరాబాద్ : అల్గోల్‌లో మాట్లాడుతున్న మాణిక్‌రావు



రామాయంపేట : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

# ఇంటింటికీ పథకాలు

- కాంగ్రెస్ నాయకులకు కండ్లు ఉన్నా చూడలేరు
- సంక్షేమ పథకాలను నిలిపివేతకు కుట్ర
- తెలంగాణకు కేసీఆరే ముఖ్యమంత్రి
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- కారెక్కిడిన మాజీ సర్పంచ్ మంగ్యానాయక్
- బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

రామాయంపేట, అక్టోబర్ 26 : తెలంగాణలోని ప్రతి ఇంటికీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చేరాయని, ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ కోరడంతో ఆ పార్టీ నైజం బయటపడిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంక్షేమ పట్టదని విమర్శిచారు. మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. గురువారం రామాయంపేట పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ (రూరల్)కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేదేందర్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే మీకు అండగా ఉంటానన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ చేస్తేన్న ప్రజాకర్షక పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు.

రామాయంపేట మండలం రాయిలాపూర్, కాట్రియాల, లక్మాపూర్ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ నేతలకు కండ్లు ఉన్నా ఎదురుగా కనిపిస్తున్న అభివృద్ధిని చూడలేరని విమర్శించారు.

నిజాంపేట మండలం జడ్చెరువు మాజీ సర్పంచ్ లంబాడీ మంగ్యానాయక్ తన అనుచర వర్గంతో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో సొంత గూటికి చేరుకున్నారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, యువ నాయకుడు పునీత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ నార్సింపేట భిక్షపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, సీనియర్ నేత పుట్టి యాదగిరి, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, నేతలు గజవాడ నాగరాజు, సిద్ధిరాంరెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యంరెడ్డి, ప్రజాప్రతినిధులు నర్సారెడ్డి, భాగ్యమ్మాభిక్షపతి, చంద్రకళ, ఇమ్మానియేల్, పంబాల జ్యోతి, శ్రీనివాస్, సుభాష్, మల్లేశం, ఉమామహేశ్వర్, మైలారం శ్యాములు, సురేశ్, మైసాగౌడ్, మధుసూదన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, శామిరెడ్డి, శ్రీశైలంరెడ్డి, మైలారం భిక్షపతి ఉన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్ మంగ్యా నాయక్



సిర్గాపూర్ : ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వాసర్ గ్రామస్తులు



సిర్గాపూర్ : గోసాయిపల్లిలో మద్దతు ఇస్తున్నతీర్మాన పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేస్తున్న నేతలు

# బీఆర్‌ఎస్‌లో ప్రతి కార్యకర్తకూ గుర్తింపు

- ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, సంగారెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- వాసర్‌లో 50 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక
- సీఎం కేసీఆర్‌కు జైకొట్టిన గోసాయిపల్లి ప్రజలు

సిర్గాపూర్/ సదాశివపేట, అక్టోబర్ 26 : బీఆర్‌ఎస్‌లో ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సుమారు 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గ్రామానికి చెందిన చాకలి సాయిలు, మారుతి, దత్తు, తులసమ్మ, రామవ్వ, బాబూసాబ్, అశోక్, బిరదార్ రాజు, నాగయ్యస్వామి, సిందే దత్తాత్రేయ, సాగర్, సంజీవ్ తదితరులు మొత్తం 50 మంది పార్టీలో చేరారు.

కార్యక్రమంలో జడ్పీటీసీ రాఘవారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు అనంతరావు కులకర్ణి, దేవేందర్ తదితరులు ఉన్నారు.

**గోసాయిపల్లిలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం**

సిర్గాపూర్ మండలంలోని గోసాయిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి సర్పంచ్ సాయాగౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. తాము బీఆర్‌ఎస్‌కే మద్దతు ఇస్తామని ఎస్సీ కాలనీ ప్రజలు, కుమ్మరి సంఘం, శివాజీ యూత్ సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాఘవరెడ్డి, సొసైటీ చైర్మన్ గుండు వెంకట్‌రాములు, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సంజీవరావు, కార్యకర్తలు ఉన్నారు.

**బీఆర్‌ఎస్‌లో మైనార్టీల చేరిక**

సదాశివపేట మండలం మాచిరెడ్డిపల్లిలో మైనార్టీ నేతలు టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. గురువారం క్యాంపు కార్యాలయంలో మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నేత జలీద్ అబేదు ఆధ్వర్యంలో 50 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, గ్రామాధ్యక్షుడు శ్రీరాములుగౌడ్, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు ఆత్మకూర్ నగేశ్ పాల్గొన్నారు.



సదాశివపేట : చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి



వెంకటాపూర్ అగ్రహారంలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్, మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి

మనోహరాబాద్, అక్టోబర్ 26 : సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రహారంలో గురువారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేయడం మన అదృష్టమన్నారు. పల్లెగా ఉన్న వెంకటాపూర్ అగ్రహారాన్ని పంచాయతీగా మార్చి సుమారు రూ. కోటిన్నరతో అనేక అభివృద్ధి పనులను చేశారని ఇంటింటికీ తిరిగి వివరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, గ్రామాధ్యక్షుడు నీలగిరిగౌడ్, సర్పంచ్ రేణుకాఆంజనేయులు, సీనియర్ నేత అంబపురం వెంకటేశ్, ఆత్మకమిటీ డైరెక్టర్లు రాహుల్‌రెడ్డి, భిక్షపతి, ఉపసర్పంచ్‌లు ధర్మేందర్, రాజూయాదవ్, వార్డు సభ్యులు జ్ఞానగిరి యాదవ్, కిశోర్ యాదవ్, వెంకటేశ్‌యాదవ్, కో ఆప్షన్ సభ్యులు కుమార్‌గౌడ్, యాదమ్మ, నాయకులు పెంటాగౌడ్, నరేందర్‌గౌడ్, ఇర్ఫాన్, రమేశ్‌గౌడ్, నాగరాజు, రాజు, గణేశ్ పాల్గొన్నారు.